## క్లుప్తంగా

### తిరువూరు ఆర్డీవో బదిలీ

తిరువూరు: తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి వైవీ ప్రసన్నలక్ష్మి రాష్ట్ర సాధారణ పరిపాలనా శాఖకు బదిలీ అయ్యారు. తిరువూరు ఆర్డీవోగా ఆమె రెండేళ్లుగా పని చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డి గురువారం జారీ చేసిన ఆదేశాల మేరకు తిరువూరు ఆర్డీవోగా కొత్తా మాధవి నియమితులయ్యారు. ఇటీవల వెలువడిన ఏపీపీఎస్సీ గ్రూప్–1 ఫలితాల్లో ఎంపికైన మాధవిని తిరువూరు ఆర్డీవోగా తొలిసారిగా నియమించారు.

### కరాటే విజేతలకు అభినందన

తిరువూరు: గుంటూరులో ఇటీవల జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో తిరువూరు బాలబాలికలు పలు పతకాలు సాధించారు. కట్టా విభాగంలో దీపక్, హేమచంద్, నేహిత్, సింధు, అనన్య, తేజస్విని ప్రథమ బహుమతులు, కుమిటే విభాగంలో వై.కేశవ, కె.కార్తికేయ ద్వితీయ స్థానంలో నిలిచారని హర్ష కరాటే ఇనిస్టిట్యూట్ నిర్వాహకుడు నాగేశ్వరరావు తెలిపారు.

### వాటర్ ప్యూరిఫయర్ అందజేత

రెడ్డిగూడెం: మండలంలోని కూనపరాజు పర్వ అంగన్‌వాడీ కేంద్రం 162లో శుక్రవారం విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్, టాటా ట్రస్ట్ వారు వాటర్ ప్యూరిఫయర్‌ను అందజేశారని సర్పంచ్ మాతంగి వెంకటేశ్వరరావు గురువారం తెలిపారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మజీదాబేగం మాట్లాడుతూ.. నీరు, పారిశుద్ధ్యం అనేవి చాలా ముఖ్యమైన అంశాలని, వాటి విషయంలో తగిన చర్యలు జాగ్రత్తలు వహించాలన్నారు. నీటిని పొదుపుగా వినియోగించాలని సూచించారు. ఫౌండేషన్, ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు.

### వరి విత్తనాలపై అవగాహన

ఏ.కొండూరు: మండలంలోని కంభంపాడు గ్రామంలో గురువారం వరి విత్తనాలపై జిల్లా వనరుల కేంద్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు పి.మోనిషా మాట్లాడుతూ.. గ్రామీణ విత్తన ఉత్పత్తి పథకం ఖరీఫ్–2023 సంవత్సరానికి సంబంధించిన వరి ఎంటీయు 1061 రకంపై రైతులకు అవగాహన కల్పించి సాగు చేసే పద్ధతులను వివరించామన్నారు. ఆకుముడత నివారణకు ఏసీఫెట్ 1.5 గ్రాములు లేదా కార్టఫ్ హైడ్రో క్లోరైడ్ రెండు గ్రాములు, క్లోరం ట్రాలీప్రోలు 0.3 మిల్లీలీటర్లు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. వరి పొలాలను పరిశీలించారు. ఏఈవో రామచంద్రరావు, రైతులు పాల్గొన్నారు.

పొందుగల(మైలవరం): వరి చిరుపొట్ట దశలో కేళీలు ఏరేయాలని జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ మోనీషా తెలిపారు. మైలవరం మండలం పొందుగల గ్రామంలో గ్రామీణ విత్తనోత్పత్తి పథకంపై విజయవాడ జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మైలవరం ఏడీఏ(ఆర్) ఎం.శ్రీనివాసరావు వరి పొలాలు పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఎంఏఓ సంధ్యారాణి, ఏఓ ఆర్.వాసుదేవ్, ఆర్బీకే అడ్వైజర్ బోర్డు చైర్మన్ కె.శ్రీనివాసరావు, వీహెచ్ఏ ఎస్.అన్నపూర్ణాదేవి పాల్గొన్నారు.

### టీడీపీకి మాజీ ఎంపీటీసీ రాజీనామా

నూజివీడు: మండలంలోని అన్నవరం మాజీ ఎంపీటీసీ, టీడీపీ నాయకుడు వీరమాచినేని మాణిక్యాలరావు తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. పార్టీలో గ్రూపు రాజకీయాలు, ఒంటెద్దు పోకడలు ఎక్కువయ్యాయని, వాటితో పొసగక తాను పార్టీకి రాజీనామా చేస్తున్నానన్నారు. అన్ని విషయాలనూ టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లినా ఆయన పట్టించుకోలేదని చెప్పారు. ఈ నేపథ్యంలో ఇక టీడీపీలో తాను కొనసాగలేనని భావించి రాజీనామా చేశానన్నారు.

# ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే ధ్యేయం

- ఎమ్మెల్యేలు వసంత కృష్ణప్రసాద్, రక్షణనిధి
- జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలకు విశేష స్పందన


జక్కంపూడి గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్


ఆంజనేయపురంలో మెడికల్ కిట్ అందజేస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి

జక్కంపూడి(విజయవాడరూరల్): రాష్ట్రంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ధ్యేయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అన్నారు. జక్కంపూడి గ్రామంలో వైఎస్సార్ విలేజీ క్లినిక్ నందు గురువారం నిర్వహించిన శిబిరంలో ఎమ్మెల్యే వసంత పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ గ్రామ కన్వీనర్ ఎల్.వెంకటకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి గ్రామంలో ఉచిత వైద్యశిబిరాలను ప్రభుత్వం నిర్వహించి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను ఇస్తోందన్నారు. కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన వైద్యసేవలను అందిస్తున్నామని చెప్పారు. జక్కంపూడి గ్రామంలో 651 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను అందజేశారన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు కాటంనేని పూర్ణచంద్రరావు, ఎంపీటీసీ సభ్యురాలు బయ్యారపు కల్పన, డాక్టర్లు మాధురీదేవి, అశ్విని, గ్రామ కార్యదర్శి చెన్నకేశవరావు, నాయకులు గంధం శ్రీనివాసరావు, హీమాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**పేదలకు అందుబాటులో పథకాలు**

ఆంజనేయపురం(తిరువూరురూరల్): పేదల సంక్షేమానికి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పలు పథకాలు సత్ఫలితాలిస్తున్నాయని తిరువూరు ఎమ్మెల్యే కె.రక్షణనిధి అన్నారు. తిరువూరు మండలంలోని అంజనేయపురంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ప్రతి సచివాలయం పరిధిలో ఒక వెల్‌నెస్ సెంటర్ నిర్మించడంతో పాటు 24 గంటలూ పని చేసే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. వైద్యులు, సిబ్బంది కొరత లేకుండా ఎప్పటికపుడు నియామకాలు కూడా జరుగుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. మెడికల్ కిట్లను పంపిణీ చేశారు. ఎంపీపీ భారతి, ఏఎంసీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, జెడ్పీటీసీ రామచంద్రారెడ్డి, సర్పంచి కుటుంబరావు, ఎంపీటీసీ కోటేశ్వరమ్మ, పీఏసీఎస్ చైర్మన్ సీతారామయ్య, నాయకులు బాబూరావు, ఇన్‌చార్జి ఎంపీడీవో నాగేశ్వరరావు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

**ప్రజా ఆరోగ్య పరిరక్షణకు సురక్ష**

విస్సన్నపేట: ప్రజా ఆరోగ్య పరిరక్షణకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. విస్సన్నపేట గ్రామ సచివాలయం –4 పరిధిలో స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలంలో వైద్యశిబిరాలు నేటితో ముగిశాయని, విజయవంతం చేసి అధికారులకు, వైద్యులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి, ఏఎంసీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, యరమల రామచంద్రారెడ్డి, సర్పంచ్ సాధుపాటి నాగమల్లేశ్వరి, కేడీసీసీబీ డైరెక్టర్ భూక్యా రాణి, వైఎస్సార్ సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అనుమోలు శివబాజీ, జిల్లా కమిటీ సభ్యుడు శిరసాని ప్రకాష్, పట్టణ అధ్యక్షుడు నెక్కళపు కుటుంబరావు, వైస్ ఎంపీపీ రెడ్డి శ్రీనివాసరావు, ఏఎంసీ డైరెక్టర్ రెడ్డి శేషగిరి, ఉప సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, ఎంపీడీవో ఎస్.వెంకటరమణ, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.


వలసపల్లిలో మందులు పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్

**ప్రజల ఇంటి ముంగిటకే వైద్య సేవలు**

మైలవరం: వైఎస్సార్ ప్రభుత్వం ప్రజల ఇంటి ముంగిటకే వైద్య సేవలు అందిస్తోందని ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి తెలిపారు. మైలవరం 5వ నంబర్ గ్రామ సచివాలయం పరిధిలో స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, వైఎస్సార్ వ్యవసాయ విభాగం జిల్లా అధ్యక్షుడు జొన్నలగడ్డ గంగాధరరావు మాట్లాడుతూ.. గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయని పథకాలను ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్నారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్నరాణి స్వామి, సర్పంచ్ గరికపాటి మంజుభార్గవి, వైస్ ఎంపీపీ షేక్ అబ్దుల్ రహీమ్, జెడ్పీటీసీ సభ్యులు ఎస్.తిరుపతిరావు, ఎంపీడీవో లక్ష్మీకుమారి, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

**పేదల ఆరోగ్యానికి భరోసా..**

నూజివీడు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి గడప వద్దకు వైద్య సేవలను తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎంపీపీ ఆరేపల్లి శిరీష అన్నారు. మండలంలోని బత్తులవారిగూడెంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. శిబిరంలో 358 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. జెడ్పీ వైస్ చైర్మన్ గుడిమళ్ల కృష్ణంరాజు, ఎంపీడీవో వీపీ విజయ్‌కుమార్, సర్పంచి మునునూరి లక్ష్మీకాంతమ్మ, సొసైటీ అధ్యక్షుడు మందాడ శంకరరావు, నాయకులు మందాడ స్వామి, చింత బసవరాజు, ఆరేపల్లి రాంబాబు పాల్గొన్నారు.

### నేటి శిబిరాలు

నూజివీడు: ఎంఎస్‌పాలెంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వీపీ విజయ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు.

పెనుగొలనులో..

పెనుగొలను(గంపలగూడెం): జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శుక్రవారం గంపలగూడెం మండలంలోని పెనుగొలనులో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పిచ్చిరెడ్డి తెలిపారు. గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో శిబిరం జరుగుతుందన్నారు. వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం**

చాట్రాయి: రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనేది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య ఆశయమని ఏపీ కో ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి స్పష్టం చేశారు. మర్లపాలెం గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం డాక్టర్లు జి.వెంకటేశ్వరరావు, విజయలక్ష్మి, శ్రీనివాసరెడ్డి, దుర్గాప్రసాద్ 376 మందికి పలు రకాల వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంపీడీవో దుర్గాప్రసాద్, ఎంఈవో బ్రహ్మాచారి, నాయకులు కుప్పాల మద్దిరామయ్య, నాగేశ్వరరావు, వెంకయ్య, ఈవోపీఆర్డీ మురళీకృష్ణ, పంచాయతీ కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

**పేదల చెంతకే కార్పొరేట్ వైద్యం**

ఆగిరిపల్లి: ప్రజల ఆరోగ్యంపై సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిలుస్తోందని జెడ్పీటీసీ పిన్నిబోయిన వీరబాబు అన్నారు. మండలంలోని నూగొండపల్లిలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో 385 మంది వైద్య సేవలు పొందారు. మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటరత్నం, ఎంపీడీవో పి.శంకర్రావు, తహసీల్దార్ ఉదయభాస్కర్, వైద్యాధికారి జగన్‌మోహన్‌రావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పల్లగాని నరసింహారావు, సర్పంచ్ కందుల మల్లేశ్వరి, పార్టీ నాయకులు గోళ్ల ఇస్సాకు, కందుల విక్రమ్, నండూరి భాస్కర్‌ప్రసాద్ పాల్గొన్నారు.

**725 మందికి వైద్య పరీక్షలు**

నెమలి(గంపలగూడెం): జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా గంపలగూడెం మండలం నెమలిలో గురువారం వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో గంపలగూడెం, ఊటుకూరు పీహెచ్‌సీల వైద్యులు, పిల్లల, ఆర్థోపెడిక్ వైద్యులు, ఆప్తమాలజిస్టులు 725 మందికి వైద్య పరీక్షలు చేసి, మందులను ఉచితంగా అందజేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి కావూరి వినయ్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యులు కోట శామ్యూల్, సర్పంచ్ దుబ్బాక రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు కుంభగిరి వెంకటకృష్ణ, ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజలకు మెరుగైన వైద్యసేవలు**

మునునూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలు మెరుగైన వైద్యసేవలు పొందాలని జెడ్పీటీసీ డాక్టర్ వరికూటి ప్రతాప్ కోరారు. నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష మండల టీమ్–1 అధికారి, ఎంపీడీవో జి.రాణి అధ్యక్షతన గురువారం వలసపల్లి యూపీ స్కూల్లో జగనన్న ఆరోగ్య సురక్ష గ్రామ వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారులు కరీముల్లా, కిరణ్ కుమార్, ప్రతాప్, అవినాష్, ఇర్ఫాన్, స్వప్న సింధు 526 మందికి వైద్య పరీక్షలు చేసి, 14 మందిని మెరుగైన వైద్యం కోసం నూజివీడుకు రిఫర్ చేశారు. 110 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించారు. జెడ్పీటీసీ ప్రతాప్ కళ్లజోళ్లు పంపిణీ చేశారు. వైద్య పరీక్షలను, మందుల పంపిణీ, పోషకాహార ప్రదర్శనలను సబ్ కలెక్టర్ పరిశీలించారు. సర్పంచ్‌లు చలసాని దామోదర్, ఆర్.శ్రీదేవి శ్రీనివాస్, ఉప సర్పంచ్ దారగాని సుబ్బారావు, ఎంఈవో బీవీ సుబ్బారావు, ఈవోపీఆర్డీ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి ఆరేపల్లి వెంకటేశ్వరరావు, వైద్య శాఖ, సచివాలయ, అంగన్‌వాడీ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.


బత్తులవారిగూడెంలో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ శిరీష


నెమలిలో మెడికల్ కిట్ అందజేస్తున్న ప్రజాప్రతినిధులు


మైలవరం వైద్యశిబిరంలో మాట్లాడుతున్న నాయకులు

## పెండింగ్ పనులను వెంటనే పరిష్కరించాలి

నూజివీడు: నియోజకవర్గ వ్యాప్తంగా రెవెన్యూ శాఖలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు సూచించారు. పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో గురువారం రాత్రి సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్‌తో కలిసి తహసీల్దార్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్ మాట్లాడుతూ కొందరు భూ యజమానులు కోర్టులో కేసులు వేయడం వల్ల నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని అర్హులైన పేదలకు నివేశన స్థలాల పంపిణీ నిలిచిపోయిందన్నారు. కోర్టుల్లో ఉన్న భూవివాదాల కేసులు త్వరగా పరిష్కారమయ్యేలా రెవెన్యూ అధికారులు కౌంటర్లు వేయాలన్నారు. వెబ్‌ల్యాండ్, ప్రజల సమస్యలు వేగంగా పరిష్కారమయ్యేలా చొరవ తీసుకోవాలని సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్‌ను కోరారు. పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో రూ.21.15 కోట్లతో నిర్మాణంలో ఉన్న జీ+3 భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.4 కోట్లను నాబార్డు ద్వారా మంజూరు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ నిధులతో పెండింగ్‌లో ఉన్న భవన నిర్మాణ పనులన్నింటినీ శరవేగంగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో సబ్‌కలెక్టర్, నూజివీడు, ఆగిరిపల్లి తహసీల్దార్లు డీవీఎస్ యల్లారావు, ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


నూజివీడు సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్

**నూతన బస్సు సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలి**

నూజివీడు: నూజివీడు డిపో నుంచి హైదరాబాద్‌కు ఏర్పాటు చేసిన రెండు ఇంద్ర ఏసీ నూతన బస్సు సర్వీసులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు చెప్పారు. బస్సు సర్వీసులను ఎమ్మెల్యే మేకా ప్రతాప్ బుధవారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో ఉన్న ఇంద్ర ఏసీ బస్సు సర్వీసులు తరచూ మరమ్మతులకు గురవుతున్నందున ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యను ఆర్టీసీ ఉన్నతాధికారులతో మాట్లాడి నూతన ఇంద్ర ఏసీ బస్సులు రెండింటిని నూజివీడు డిపోకు కేటాయించామని చెప్పారు. త్వరలోనే మరో ఐదు నూతన సీఎన్‌జీ బస్సులు కూడా నూజివీడు డిపోకు వస్తాయన్నారు. నూతన బస్సులు తీసుకొచ్చేందుకు ఆర్టీసీ ఎండీతో చర్చిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ సూర్య పవన్‌కుమార్, సీఐ రజని, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాము, మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, ఆర్టీసీ కండక్టర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## దసరా వేడుకకు పటిష్టమైన ఏర్పాట్లు

నూజివీడు: దసరా రోజున శ్రీ కోట మహిషాసురమర్ధని అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని ఆలయంలో ఏర్పాట్లను సబ్‌కలెక్టర్ గురువారం స్వయంగా పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్, పట్టణ సీఐ ఎంవీవీఎస్ఎన్ మూర్తిలకు పలు సూచనలు చేశారు. 23న పెద్దగాంధీబొమ్మ సెంటర్ నుంచి చిన్నగాంధీబొమ్మ సెంటర్ వరకు వాహనాల రాకపోకలకు అనుమతి ఇవ్వొద్దన్నారు. వాహనాలను వేరే మార్గం గుండా మళ్లించాలని పేర్కొన్నారు. ఎస్ఆర్ఆర్ హైస్కూల్ లో వాహనాలు పార్కింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయ పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ట్రాఫిక్ ఎస్ఐ రాధాకృష్ణారెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాలినడకన కనకదుర్గమ్మ సన్నిధికి తరలిన భక్తులు

చెక్కపల్లి(మునునూరు): దసరా శరన్నవరాత్రుల సందర్భంగా బెజవాడ కనకదుర్గమ్మను దర్శించుకునేందుకు చెక్కపల్లి నుంచి భక్తులు కాలినడకన తరలివెళ్లారు. భక్తురాలు జోనబోయిన మంగమ్మ ఆధ్వర్యంలో 10 మంది భక్తులు 80 కిలోమీటర్ల దూరం ఉన్న బెజవాడ కనకదుర్గమ్మ దర్శనానికి గురువారం కాలి నడకన బయలుదేరి వెళ్లారు.

## అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పాలన

ఎమ్మెల్యే రక్షణనిధి

నరసాపురం(విస్సన్నపేట): అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. మండలంలోని నరసాపురం గ్రామంలో సచివాలయం–2 వద్ద రూ.21.80 లక్షల నిధులతో నిర్మించిన రైతుభరోసా కేంద్రం, రూ.20.80 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్, రూ.40 లక్షలతో నిర్మించిన రక్షిత మంచినీటి ఓహెచ్‌ఆర్ ట్యాంక్‌ను ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. గ్రామంలో సీసీ రోడ్లు ఏర్పాటు చేయటంతో పాటు పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి, ఏఎంసీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, రైతు సలహామండలి జిల్లా చైర్మన్ దోర్నాల దామోధరరెడ్డి, కేడీసీసీబీ డైరెక్టర్ భూక్యా రాణి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అనుమోలు శివబాజీ, మాజీ సొసైటీ అధ్యక్షుడు అల్లు గణపతిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మిద్దే నాగమయ్య, కాసర చెన్నారెడ్డి, పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ప్రకాష్, పట్టణ అధ్యక్షుడు కుటుంబరావు, సర్పంచ్ నాగమల్లేశ్వరి, ఎంపీటీసీ మారేశు, ఆర్‌డబ్ల్యూ ఎస్ డీఈ కృష్ణనాయక్, ఏఈ సాయిరాఘవి, ఏవో రాజ్యలక్ష్మి, పీఆర్‌ఏఈ దైవసహాయం పాల్గొన్నారు.


నరసాపురంలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి, ప్రజాప్రతినిధులు

## శ్మశానవాటిక అభివృద్ధి చేయాలని వినతి

మూలపాడు(ఇబ్రహీంపట్నం): మూలపాడు ఎస్సీ శ్మశానవాటిక అభివృద్ధి చేయాలని ఏపీ ట్రాన్స్‌కో డీఎస్పీ ధర్మేంద్రను ప్రజలు కోరారు. ఈ మేరకు గుణదల విద్యుత్ సౌధలో ట్రాన్స్‌కో డీఎస్పీ ధర్మేంద్రకు గురువారం వినతి పత్రం అందజేశారు. గతంలో ప్రభుత్వం కేటాయించిన 2.42 ఎకరాల ఎస్సీల శ్మశానం ఉబ్బడి వాగు పక్కన ఉన్నందున వర్షాకాలం సమాధి కార్యక్రమాలకు ఆటంకంగా ఉందని డీసీసీ కార్యదర్శి చింతపల్లి దాసు అన్నారు. గతంలో వివిధ శాఖల అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఎన్టీటీపీఎస్ సీఎస్ఆర్ ఫండ్స్‌తో మెరక చేసి ప్రహరీ నిర్మించాలని కోరారు.

## ప్రేమ పేరుతో మోసగించాడంటూ యువతి ఫిర్యాదు

జి.కొండూరు: ప్రేమ పేరుతో మోసగించాడంటూ ఓ యువతి ఫిర్యాదు మేరకు యువకుడిపై గురువారం రాత్రి కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెలగలేరు గ్రామానికి చెందిన ఓ యువతి(20) అదే గ్రామానికి చెందిన కంభంపాటి పవన్‌కుమార్ నాలుగేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. వివాహం చేసుకోవాలని యువతి అతడిని అడగ్గా అందుకు అతను నిరాకరించాడు. ప్రేమ పేరుతో శారీరకంగా వాడుకొని మోసం చేశాడంటూ యువతి ఇచ్చిన ఫిర్యాదుతో అతనిపై కేసు నమోదు చేసినట్లు జి.కొండూరు ఎస్ఐ ధర్మరాజు తెలిపారు.



## వైభవంగా దసరా ఉత్సవాలు


వామకుంట్లలో 3 లక్షల నగదుతో అలంకరణ


పుట్రేలలో మహా చండీ దేవి అలంకరణలో..


సత్తెమ్మ అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే వసంత దంపతులు


మైలవరంలో..


బలివేలో మహాలక్ష్మి


కిలేశపురంలో..

తిరువూరు, మైలవరం, నూజివీడు నియోజకవర్గాల్లో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా ఐదో రోజైన గురువారం అమ్మ వార్లు వివిధ అలంకారాల్లో దర్శనమిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారు.

– తిరువూరు/మైలవరం/నూజివీడు


శ్రీకోట మహిషాసురమర్ధిని అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే మేకా ప్రతాప్


గౌరీకేదారేశ్వర ఆలయంలో..


పెనుగొలనులో మహాచండీదేవిగా..


నెమలిలో సంతానలక్ష్మీదేవిగా


చౌటపల్లిలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రక్షణనిధి